


'రాజముద్ర' తెలుగు దినపత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు
సెల్ : 9182 474 575

www.rajamudranews.com

అక్షర

# రాజముద్ర

ప్రతి అక్షరం - ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

AKSHARA RAJAAMUDHRA

RNI No: TELTEL/2024/86684


విలేకరులు కావలెను

'రాజముద్ర' తెలుగు దినపత్రికలో పని చేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్నవారికి ఆహ్వానం పలుకుతోంది.

సంప్రదించాల్సిన చిరునామా..

సెల్ : 9182 474 575

| మేడ్చల్-మల్కాజ్‌గిరి | బుధవారం | 10.09.2025 | సంపుటి : 2 | సంచిక :218 | పేజీలు : 8 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| MEDCHAL-MALKAJGIRI | Wednesday | 10.09.2025 | volume : 2 | Issue : 218 | Pages : 8 | Cost : 2/- |



## ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

### 452 ఓట్లతో గెలుపు

### సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ పక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు వచ్చాయి.

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు హక్కు వినియోగించు కున్నా రు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికా ర ఎన్‌డిఏ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శ న్‌రెడ్డి పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృ త్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధా కృష్ణన్ నే వరించింది.

- మిగతా 2వ పేజీలో

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి

రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సిఎం రేవంత్ వినతి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టం పై ఆర్థికమంత్రికి నివేదిక అందజే శారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు.

02



## గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

### మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి

### కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి

### తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం




**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునః మూల్యాంకనం జరపాలని టీఎస్‌పీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. ఈ ప్రక్రియను ఎనిమిది నెలల లోపు పూర్తిచేయాలని స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని హైకోర్టు వ్యాఖ్యానించింది.

మిగతా 3 లో

### గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

- హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్

03

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.





06

### సరిగ్గా శిక్ష అనుభవించలేదు.. మళ్లీ జైలుకెళ్లండి

థాయ్‌లాండ్ మాజీ ప్రధానికి సుప్రీంకోర్టు షాక్




06

### భారత్ దారికి రావాల్సిందే..

మళ్లీ నోరు పారేసుకున్న ట్రంప్ వాణిజ్య సలహాదారు

## ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు

- రాష్ట్ర ప్రభుత్వానికి ఏసీబీ నివేదిక
- గవర్నర్ అనుమతి కోరే అవకాశం



03

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :**

ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది. ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది.

## నేపాల్ అల్లకల్లోలం

సోషల్ మీడియా బ్యాన్‌తో నేపాల్‌లో ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు.

### ఆందోళనలు హింసాత్మకం

నేపాల్‌లో మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం

మాజీ ప్రధాని ఇంటికి నిప్పపెట్టడంతో సతీమణి సజీవ దహనం



**ఖాట్మండ్, సెప్టెంబర్ 9 :** ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65) ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ ఇంటికి ఆందోళనకారులు నిప్పటించారు. ఇంటిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అయ్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి. నిరసనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధాని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మరణించారు.

02


## ప్రధాని రాజీనామా

వరుసగా మంత్రుల రాజీనామాలు

ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా

దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు





# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

## 452 ఓట్లు పొందిన రాధాకృష్ణన్

## సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ పక్రియ సాయంత్రం 5 గంటలకు ము-ంగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు-హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాళీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరఫున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు- వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు-బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ పక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.



# 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

## ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన ఉన్నతాధికారుల సమావేశం లో ఈ ఏర్పాట్లపై సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటెలిజెన్స్ అదనపు డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ ఈ నెల 17న ఉదయం గన్ పార్క్‌లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జరిగే ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వివరించారు. గన్‌పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీహెచ్‌ఎంసీ కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. గన్‌పార్క్ వద్ద పుష్పాలంకరణ, షామియానాలు తదితర ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రాంతాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలనీ సూచించారు. పబ్లిక్ గార్డెన్‌లో జరిగే కార్యక్రమానికి తగిన ఏర్పాట్లు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా, వేడుకలుగా నిర్వహించబడాలని, అలాగే నిరంతర విద్యుత్ సరఫరా, తాగునీరు, శానిటేషన్, ఇతర మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. వీవీఐపీలు, ప్రజాప్రతినిధులందరికీ ఆహ్వాన పత్రికలు అందేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్పీడీసీఎల్ ఎండి ముషర్రఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

# 'డిజిటల్ అరెస్ట్' వలలో మాజీ ఎమ్మెల్యే

## .. రూ.31 లక్షలకు టోకరా

**బెంగళూరు:** ఈ మధ్యకాలంలో 'డిజిటల్ అరెస్ట్' బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. సామాన్యులే కాదు చదువుకున్న వాళ్లు, సమాజంలో పలుకుబడి ఉన్న వ్యక్తులూ వీటి బారిన పడుతున్నారు. తాజాగా కర్ణాటకకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చుకు చిక్కారు. ఆయనను బెదిరించి ఎనిమిది రోజుల్లో రూ. 30.99 లక్షలు దోచుకున్నారు. బీదర్ జిల్లాలోని ఔరద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుండప్ప వకీల్‌కు ఆగస్టు 12న సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) అధికారినంటూ ఓ ఫోన్‌కాల్ వచ్చింది. మనీలాండరింగ్ కేసులో ఓ నిందితుడిని అరెస్టు చేయగా అతడి వద్ద మాజీ ఎమ్మెల్యే బ్యాంకు అకౌంట్ వివరాలు, ఏటీఎం కార్డు దొరికాయని చెప్పాడు. ఏ క్షణంలోనైనా అరెస్టు చేయవచ్చంటూ వకీల్‌ను హెచ్చరించాడు. కాసేపటికి మరో వ్యక్తి ఫోన్ చేసి దర్యాప్తు అధికారినంటూ వకీల్‌ను సంప్రదించాడు. ఆయన వ్యక్తిగత, ఆస్తి వివరాలు తీసుకున్నాడు. అనంతరం వకీల్‌ను డిజిటల్ అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పాడు. మరుసటి రోజు వకీల్‌కు వీడియో కాల్ చేసి ఆన్‌లైన్‌లో నకిలీ కోర్టును, న్యాయమూర్తిగా ఒకరిని చూపించి నమ్మించారు. నకిలీ న్యాయమూర్తిగా ఉన్న వ్యక్తి వకీల్ నిర్దోషిగా పేర్కొంటూ ఓ ఒప్పందంపై సంతకం చేయాలని ఆదేశించాడు. ఆ తతంగం తర్వాత సెక్యూరిటీ డిపాజిట్ కింద ఆర్‌టీజీఎస్ ద్వారా రూ.10 లక్షలు బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని ఆదేశించాడు. దర్యాప్తు తర్వాత ఇచ్చిన సొమ్ము తిరిగి వస్తుందని హామీ ఇచ్చాడు. దాదాపు ఎనిమిది రోజులు వకీల్‌ను డిజిటల్ అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్లు అయన నుంచి రూ. 30.99 లక్షలను పలు దఫాలుగా బదిలీ చేయించుకున్నారు. ఇచ్చిన డబ్బులు తిరిగి రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన మాజీ ఎమ్మెల్యే... సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి

- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీస్ట్రక్చరింగ్‌కు అనుమతి ఇవ్వండి - భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్‌కు సీఎం రేవంత్ వినతి



నిర్మల సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థిక మంత్రికి నివేదికను అందజేశారు. ఈ భేటీలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె. రఘువీర్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చ జరిగింది. తాజాగా తెలంగాణలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టానికి సంబంధించిన ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు సీఎం వివరించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించారు. ముఖ్యంగా గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీ స్ట్రక్చర్ చేయాలని, అలాగే విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం నిర్మల సీతారామన్‌ను అభ్యర్థించారు. అధిక వడ్డీలతో తీసుకున్న అప్పులు రాష్ట్రానికి తీవ్ర భారం అయ్యాయి అని వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రభావం చూపుతున్నందున, వాటిని తిరిగి చెల్లించేందుకు రీ స్ట్రక్చరింగ్‌కు అనుమతి ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి కేంద్రం అండగా నిలవాలి అని కోరుతూ, ముఖ్యంగా యంగ్ ఇండియా స్కూల్స్ మరియు ఇతర విద్యాసంస్థల అభివృద్ధికి రూ.30,000 కోట్లు మంజూరు చేయాలని కోరారు.

తెలంగాణలో 90 శాతం వరకు ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే ఉద్దేశంతో యంగ్ ఇండియా స్కూల్స్ పథకం అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, మిగతా వాటికి టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. ఒక్కో స్కూల్‌లో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉండగా, మొత్తం 2.70లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది అని వివరించారు. ఈ 105 స్కూళ్ల నిర్మాణానికి రూ.21,000 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు తదితర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు రూ.9,000 కోట్లు అవసరమని తెలిపారు. ఈ నిధుల సాధన కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని, అలాగే పరిమితుల నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరారు. విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖర్చును పెట్టుబడిగా పరిగణించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి అభ్యర్థించారు.

# హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

## తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను స





మీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.




# కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

## నల్లగొండలో నమోదైన కేసుల కొట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. నల్గొండలో వేర్వేరు పోలీస్ స్టేషన్లలో నమోదైన మూడు కేసులను కొట్టివేసింది హైకోర్టు. గతేడాది జరిగిన పదోతరగతి పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్‌పై కేటీఆర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల మేరకు మూడు పోలీస్ స్టేషన్‌లలో కేటీఆర్‌పై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేటీఆర్ తమ పేర్లను ఎలా చెబుతారని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌పై కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు కేటీఆర్.



# నేపాల్‌లో ఆందోళనలు తీవ్రం

- మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం
- మాజీ ప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో సతీమణి సజీవ దహనం

**ఖాట్మండ్, సెప్టెంబర్ 9 :** సోషల్ మీడియా బ్యాన్‌తో నేపాల్‌లో ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు- అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు- అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు. ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65) ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ ఇంటికి ఆందోళనకారులు నిప్పటించారు. ఇంటిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మీ చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అయ్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి. నిరసనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధాని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మరణించారు.

# వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

## పరిశీలించిన గుత్తా సుఖేందర్, స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని పాత అసెంబ్లీ పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిని మండలిగా మార్చేందుకు పునరుద్ధరణ పనులు చేపట్టారు. తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ- చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తిచేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్‌అండ్ బి అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.



# గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

## హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ

**హైదరాబాద్,సెప్టెంబర్ 9 :** హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది.

# ప్రజావాణికి వెల్లువెత్తిన దరఖాస్తులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మంగళవారం 311 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహ సంబంధిత దరఖాస్తులు 85, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 76 దరఖాస్తులు, రెవెన్యూ శాఖ కు సంబంధించి 50 దరఖాస్తు లు వచ్చాయి. ప్రవాసి ప్రజావాణి లో మూడు వినతి పత్రాలు సమర్పించారు. ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తు లు వచ్చాయని ప్రజావాణి అధికారులు తెలిపారు.

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునః మూల్యాంకనం జరపాలని టీఎస్‌పీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. ఈ ప్రక్రియను ఎనిమిది నెలల లోపు పూర్తిచేయాలని స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. గ్రూప్-1 మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు... ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ మరోవైపు ఎంపికైన అభ్యర్థులు వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జూలై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఆ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునః మూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేశారు. దీంతో ఇప్పటికే సర్టిఫికేట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటిషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేశారు. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీఎస్‌పీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది ఎంపిక కావడం, తెలుగు మాధ్యమం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం రెండు సెంటర్ల నుంచే టా పర్లు రావడం వంటి అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్ర యించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవ రపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీఎస్‌పీఎస్సీని ఆదేశిస్తూ తీర్పు వెలువరించారు.



## ప్రజాకవి కాళోజికి సిఎం రేవంత్ రెడ్డి నివాళి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.



## లంచం తీసుకుంటూ పట్టుబడిన టౌన్ ప్లానింగ్ అధికారిణి

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మణిహారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దస్త్రాలపై సంతకం చేసేందుకు మణిహారిక రూ.10లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఆమెకు ఇప్పటికే కొంత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు తెలిసింది. మిగిలిన మొత్తంలో భాగంగా రూ. 4 లక్షలు మంగళవారం తన కార్యాలయంలో స్వీకరిస్తుండగా, ముందుస్తు సమాచారంతో అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, మణిహారికను అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఏసీబీ కోర్టులో హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

# గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి

- హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి
- నిరుద్యోగులకు న్యాయం చేయాలి
- హైకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణపాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ య-ువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. "హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది" అని పేర్కొన్నారు. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్ష్యాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్‌పీఎస్సీ మొండిగా వ్యవహరించిందని ఆయన విమర్శించారు. నిరుద్యోగుల ఆరోపణలను, వారు లేవనెత్తిన అంశాలను పట్టించుకోకుండా ముందుకు పోయిందని తెలిపారు. నిరుద్యోగులు లేవనెత్తిన ఏ అంశాన్నీ పట్టించుకోకుండా వారిపై కేసులు పెట్టి, అణచివేతకు, లాఠీచార్జ్‌లకు గురిచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం హైకోర్టు ఇచ్చిన తీర్పుకు ఏం సమాధానం చెబుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ తీర్పుతో నిరుద్యోగులకు న్యాయం జరిగిందని, ఇది ముమ్మాటికీ గ్రూప్-1 బాధితుల అలుపెరగని పోరాటానికి దక్కిన గెలుపు అని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్షా ఫలితాల్లోని అక్రమాల వంటి అనేక ఆరోపణలు, సాక్ష్యాధారాలను పరిగణనలోకి తీసుకొని హైకోర్టు ఇచ్చిన తీర్పు ం ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతోందని వ్యాఖ్యానించారు. "లోపభూయిష్టమైన పద్ధతులతో పరీక్షలు నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీ సమాధానం ఏమిటి?" అని మండిపడ్డారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి అవకతవకలకు పాల్పడిన మీ నిర్లక్ష్య వైఖరికి నేడు విద్యార్థులే నష్టపోతున్నారని అన్నారు. గ్రూప్-1 పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అత్యంత కీలకమైన గ్రూప్-1 ఉద్యోగాలను అంగట్లో సరుకుల్లా అమ్ముకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల స్వార్థానికి హైకోర్టు అడ్డుకట్ట వేసిందని పేర్కొన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయమని అభిప్రాయపడ్డారు. "ఎన్నికల ముందు, తర్వాత ఉత్తమ మాటలు చెప్పి నిరుద్యోగులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ తీర్పుతో బుద్ధి రావాలి" అని అన్నారు. "ఇచ్చిన హామీల సంగతి దేవుడెరుగు, కనీసం ఉద్యోగాలను భర్తీ చేయడంలో కూడా అసమర్థంగా ఉన్న ఈ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రాష్ట్ర యువత గుర్తించుతోంది" అని విమర్శించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్షలు నిర్వహించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని కోరారు. అనవసర పట్టుదలకు పోకుండా, హైకోర్టు లేవనెత్తిన అనేక లోపాలను దృష్టిలో ఉంచుకొని ఈ తీర్పును వెంటనే అమలు చేయాలని సూచించారు. విద్యార్థులు కోరుతున్న తీరుగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. "మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దు" అని హెచ్చరించారు. "విద్యార్థులు డిమాండ్ చేస్తున్న విధంగా గ్రూప్-1 పరీక్షలను తిరిగి నిర్వహించి, వేగంగా పూర్తిచేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## ఫార్ములా ఈ-కార్ రేస్ కేసు

- రాష్ట్ర ప్రభుత్వానికి ఏసీబీ నివేదిక
- గవర్నర్ అనుమతి కోరే అవకాశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది. ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు- దుర్వినియోగం జరిగినట్లు- ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయి-ంతే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు ఈడీ తెలిపింది.

## కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరపున ముందుకు తీసుకెళ్తాం : కవిత



**హైదరాబాద్:** మాజీ సీఎం కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. "ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఉప రాష్ట్రపతిగా ఎన్నికైతే ఆ పదవికి వన్నె తెస్తారు' అని కవిత అన్నారు.



## కుప్పకూలిన గురుకుల పాఠశాల భవనం

### ముగ్గురు విద్యార్థులకు గాయాలు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 9 :** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లింగంపల్లి గ్రామంలోని గురుకుల పాఠశాలలోని పాత డార్మిటరీ బ్లాక్ మంగళవారం మధ్యాహ్నం కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు విద్యార్థులకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పాఠశాల భవనాన్ని 1984లో నిర్మించారు. ఇందులో 5వ తరగతి నుంచి ఇంటర్ వరకు 601 మంది విద్యార్థులు చదువుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో విద్యార్థులంతా తరగతి గదిలో ఉండటంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. ఆ సమయంలో హాస్టల్ భవనం పక్కగా వెళ్తున్న ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయని చెప్పారు. గాయపడిన విద్యార్థులను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు తెలిపారు. ఎస్డీఆర్ఎఫ్ బృందం ఘటనాస్థలిలో శిథిలాల తొలగింపు పనులు చేపట్టింది. శిథిలాల కింద ఉన్న విద్యార్థుల సామగ్రిని సిబ్బంది వెలికి తీస్తున్నారు. అందుబాటులో ఉన్న తరగతి గదులు, హాస్టల్ గదుల్లో విద్యార్థులకు తాత్కాలిక వసతి ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ తెలిపారు. గురుకుల పాఠశాలకు నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం రూ.7 కోట్లతో ప్రభుత్వానికి ప్రతి పాదనలు సమర్పించనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం పాఠశాలలో పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని, విద్యార్థుల భద్రతకు ఎలాంటి సమస్యలు లేవని కలెక్టర్ తెలిపారు.



## గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

### నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్న హరీష్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వం ముఖంపై చెంపపెట్టు అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు వ్యాఖ్యానించారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లుతెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు, పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్‌టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు అని వ్యాఖ్యానించారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ం ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి అవకతవకలకు పాల్పడిన నీ నిర్లక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారని విమర్శించారు. గప్పాలు కొట్టే కాంగ్రెస్ ప్రభుత్వానికి పరీక్షలు ఎలా నిర్వహించాలో సోయి కూడా లేదని హరీష్ ఎద్దేవా చేశారు. "పరీక్షలు నిర్వహించడం, ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం అంటే ం విద్యార్థులను, నిరుద్యోగులను రెచ్చగొట్టి చిల్లర రాజకీయాలు చేయడం కాదు రేవంత్ రెడ్డి. ఇప్పటికైనా కళ్లుతెరువు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు" అంటూ డిమాండ్ చేశారు.




## ఇంద్రకీలాద్రిపై 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

### సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందచేత

**విజయవాడ, సెప్టెంబర్ 9 :** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతోంది.. అయితే, దసరా మహోత్సవాలకు హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, అర్చకులు.. ఆహ్వానించారు. క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన అధికారులు, అర్చకులు.. ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అర్చకులు పాల్గొన్నారు. కాగా, బెజవాడ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంపై ఆంధ్రప్రదేశ్ సర్కార్ ఫోకస్ పెట్టింది. దసరా మహోత్సవాల ప్రణాళికలు, భక్తుల రద్దీ నిర్వహణ, క్యూ లైన్లు, భద్రతా ఏర్పాట్లు-, పార్కింగ్, త్రాగునీరు, వైద్య సహాయం, శానిటేషన్ వంటి అంశాలపై ఇప్పటికే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్షించారు. అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అమ్మలగన్నయమ్మ.. ఆమహాశక్తి.. విజయవాడ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను వేగవంతం చేశారు అధికారులు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మహోత్సవాల కోసం చేపడుతున్న ఏర్పాట్లు-, భక్తుల రద్దీకి అనుగుణంగా వేసిన ప్రణాళికలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి దిశానిదేశం చేశారు. సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ ఏడాది పదకొండు రోజుల పాటు-, అమ్మవారు పదకొండు రకాల శోభాయమాన అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. లక్షలాదిగా భక్తులు ఈ ఉత్సవాలకు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు.


## ఏపీని పరుగులు పెట్టిస్తున్న చంద్రబాబు

### తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**తిరుమల, సెప్టెంబర్ 9 :** రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణకు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. ఏపీకి ప్రధాని మోదీ రూ. లక్షల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. నా పుట్టినరోజు నాడు ఏటా స్వామి వారి దర్శనానికి వస్తుంటా. గతేడాది యూనివర్సిటీలు కావాలని కోరుకున్నా. దేశంలోనే 3 పెద్ద డీమ్డ్ వర్సిటీలు నడిపిస్తున్నా. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి హయాంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధిని కేసీఆర్ చేశారు. హైదరాబాద్‌కు మల్టీ నేషనల్ కంపెనీలను కేటీఆర్ తీసుకొచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగాలేదు. గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్ వచ్చేవారు. ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోంది. తెలంగాణ వాళ్లు ఏపీలో ఆస్తులు కొని వ్యాపారాలు చేస్తున్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే పాతరోజులు వస్తాయని మల్లారెడ్డి అన్నారు.

# స్థానిక సమరంపై మీనమేషాలు!




తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టంచడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు.

ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి.

ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్

- తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ
- వీల్‌చైర్‌లో వచ్చి ఓటేసిన మాజీ ప్రధాని దేవేగౌడ




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** నూతన ఉప రాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ ఉదయం ప్రారంభమైంది. మంగళవారం ఉదయం 10 గంటలకు పార్లమెంటు నూతన భవనంలోని వసుధ ఎఫ్ 101లో సందడిగా ప్రారంభమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఓటేశారు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ- చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు- హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు ఈ ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఈ పదవి కోసం ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిలు పోటీ-పడుతున్నారు. పార్లమెంట్ ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సభ్యుల సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. ఎన్డీయేకి 425 మంది సభ్యుల బలం ఉంది. వైకాపా, ఇతర పార్టీల మద్దతు కలిపితే ఆ సంఖ్య 438కి మించే అవకాశం కనిపిస్తోంది. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. ఈ సంఖ్య పెద్దగా మారే సూచనలు లేవు. ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమని తెలిసినా ప్రతిపక్షాలు ఈ ఎన్నికలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని రంగంలోకి దించాయి. రాజ్యాంగం, ప్రజాస్వామ్య రక్షణ కోసం పార్టీలకు అతీతంగా ఆయనకు ఓటేయాలని విస్తృత ప్రచారం చేశాయి. ఎన్డీయే అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ హడావుడి లేకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్లారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో రహస్య ఓటింగ్ విధానాన్ని అనుసరిస్తారు. రాజ్యసభ, లోక్‌సభ సభ్యులతో కూడుకున్న ఎలక్టోరల్ కాలేజీలో ఎంపీలు తమకు నచ్చిన వారికి ఓటు- వేసే వెసులుబాటు- ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఎంపీలు ఓటు వినియోగించుకోవాలని విపక్ష అభ్యర్థి ప్రచారం చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నికపై కాస్త ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే.







## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

### ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర

**సంగారెడ్డి, సెప్టెంబర్ 9 :** 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 బెడ్స్ కెపాసిటీతో 34 సెంటర్స్ ఏర్పాటు చేసుకున్నామన్నారు. క్యాన్సర్ నివారణకు నోరి దత్తాత్రేయుడి సేవలు మ-రువలేనివని.. దత్తాత్రేయుడిని ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించుకున్నట్టు చెప్పారు. రేడియేషన్ సెంటర్స్, మొబైల్ కాన్సర్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో మొబైల్ కాన్సర్ సెంటర్స్ పని చేస్తాయని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచన చేయాలని సూచించారు. రాబోయే కాలంలో 70 శాతం క్యాన్సర్ పెరగొచ్చు. ముందస్తు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలి. నర్సింగ్ విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజెస్ లో ట్రైనింగ్ ఇప్పిస్తాం. జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని.. మన దగ్గర ఏడాదికి 3 వేల మందిని నర్సు లను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు.

## జైరామ్ వ్యాఖ్యలు అహంకారపూరితం

### మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** దేశ రాజకీయాలు కేవలం రెండు పార్టీలకే పరిమితం అన్నట్లుగా కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరంతర వైఫల్యాలకు ప్రధాన కారణం ఇదేనని ధ్వజమెత్తారు. 'మాకు మద్దతివ్వక పోతే.. మీరు బీజేపీ పక్షాన ఉన్నట్లే' అనే అహంకారపూరిత వైఖరి దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌ను ఒంటరిని చేసిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా కొన్ని పార్టీల వైఖరిపై జైరాం రమేష్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ ఘాటుగా బదులిచ్చారు. దేశం ఒకప్పుడు ఉన్నట్లు-గా ఇప్పుడు రెండు ముక్కల దేశం కాదని ఆయన స్పష్టం చేశారు. 'జైరాం గారు, ఇలాంటి అహంకారమే మీ పార్టీని జాతీయ రాజకీయాల్లో విఫలం చేసింది. 'మాతో ఉంటేనే మిత్రులు, లేదంటే వాళ్ల వైపు ఉన్నట్లే' అనే వాదన అసమర్థనీయమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు బీ-టీ-మ్ కాదని, బీజేపీకి కూడా బీ-టీ-మ్ కాదని తేల్చి చెప్పారు. తాము తెలంగాణ ప్రజల 'ఏ-టీ-మ్' అని స్పష్టం చేశారు. ప్రాంతీయ పార్టీలను రాజకీయ ఆటల్లోకి లాగే బదులు, తమ పార్టీ ఎదుర్కొంటు-న్న వైఫల్యాలపై దృష్టి పెట్టాలని జైరాం రమేష్‌కు హితవు పలికారు. భారతదేశ రాజకీయాలు కేవలం కాంగ్రెస్, బీజేపీల మధ్యనే నడుస్తున్నట్లు-గా భావించడం వారి వైఫల్యాలకు మరో ఉదాహరణ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యతలు తెలంగాణ ప్రజలకు కోసమేనని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు, ఆకాంక్షలు, వారి గొంతుకగా ఢిల్లీలో నిలబడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఢిల్లీలోని రాజకీయాల ఆటల్లో తాము భాగస్వాములం కాదని తేల్చిచెప్పారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు విమర్శలు చేయడం మానుకుని, తమ పార్టీ పాలనాపరమైన, ఎన్నికల వైఫల్యాలపై కాంగ్రెస్ నేతలు ఆత్మవిమర్శ చేసుకోవాలని కేటీఆర్ సూచించారు.

## అల్లు బిజినెస్ పార్కులో పెంట్ హౌజ్ నిర్మాణం

### అక్రమ నిర్మాణంపై జిహెచ్‌ఎంసి నోటీసులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** ఒకవైపు పుష్ప 2 వివాదం ముగిసింది అనుకునేలోపే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అల్లు ఫ్యామిలీకి మరో షాక్ తగిలింది. ఇటీవల అమ్మ మరణించి బాధలో ఉన్న ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌కి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఉన్న ఆయనకు చెందిన అల్లు బిజినెస్ పార్క్‌పై ఈ చర్యలు తీసుకున్నారు. ఈ భవన నిర్మాణానికి నాలుగు అంతస్తుల వరకు మాత్రమే జీహెచ్‌ఎంసీ అనుమతులు ఇచ్చింది.. అయితే, తాజాగా భవనంపై అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారని అధికారులు ఇటీవలే గుర్తించారు. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, అనుమతులు లేని ఆ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరించాలని కోరుతూ సర్కిల్-18 అధికారులు అల్లు అరవింద్‌కు షోకాజ్ నోటీసు పంపారు. అల్లు ఫ్యామిలీ వ్యాపార కార్యకలాపాలకు కేంద్రంగా ఉండనున్న ఈ అల్లు బిజినెస్ పార్క్ నిర్మాణ పనులు 2023 నవంబర్‌లో ప్రారంభమయ్యాయి. దివంగత నటు-డు అల్లు రామలింగయ్య 101వ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్టును



మొదలుపెట్టారు. గీతా ఆర్ట్స్, అల్లు ఆర్ట్స్ వంటి సంస్థల కార్యాలయాలు ఈ భవనంలో ఉండనున్నాయి. అయితే, అక్రమ నిర్మాణాల కారణంగా ఈ భవనం ఇప్పుడు వివాదంలో చిక్కుకుంది. అయితే ఈ నోటీ-సులపై పలువురు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే అల్లు ఫ్యామిలీని టార్గెట్ చేస్తుందని కామెంట్లు- పెడుతున్నారు.

## రూ.లక్ష రుణం ఇస్తామని 3 లక్షలు దోచేశారు

**హైదరాబాద్:** ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా రూ.లక్ష వ్యక్తిగత రుణం ఇస్తామని సైబర్ నేరగాళ్లు మోసానికి పాల్పడ్డారు. బాధితుడి నుంచి రూ.3 లక్షలు కాజేశారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్‌లోని యూసఫ్ గూడకు చెందిన యువకుడికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి.. ఓ ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ నుంచి మాట్లాడుతున్నట్లు పరిచయం చేసుకున్నారు. ఎలాంటి డాక్యుమెంట్లు అవసరం లేకుండానే రూ.లక్ష రుణం ఇస్తామని నమ్మబలికారు. విడతల వారీగా బీమా, టీడీఎస్, జీఎస్టీ, ఆర్బీఐ ఛార్జీల పేరుతో రూ.3 లక్షలు కాజేశారు. మళ్లీ, ఇతర ఛార్జీలు అడుగుతుండటంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## బైక్‌ను ఢీకొన్న లారీ

### దంపతులు అక్కడిక్కడే మృతి

**ఖమ్మం, సెప్టెంబర్ 9 :** ఖమ్మం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం చెందారు. ఎర్రుపాలెం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామ సమిపంలో లారీ ఢీకొని బైక్ పై వెళుతున్న భార్యాభర్తలు మృతి చెందారు. ఈసంఘటన మంగళవారం చోటు-చేసుకుంది. మృతులు ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గని ఆత్కూర్ గ్రామానికి చెందిన దామినేని శ్రీనివాసరావు (54), దామినేని రజిని కుమారి(50)గా గుర్తించారు. వీరు తక్కెళ్లపాడు నుండి బైక్ మీద ములుగుమాడు వైపు వెళ్లే క్రమంలో అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మృతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాసర, సెప్టెంబర్ 9 :** బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు, అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.



## పాట్నా-ఢిల్లీ మధ్య వందేభారత్ స్లీపర్ ట్రైన్

### బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్లాన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 :** వందేభారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును భారతీయ రైల్వేశాఖ ప్రారంభించ నున్నది. ఢిల్లీ నుంచి పాట్నా మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు ఆ శాఖ ఏర్పాట్లు- చేస్తున్నది. ఈ రైలు ప్రయాగ్ రాజ్ మీదుగా వెళ్తుంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ భావిస్తున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 22వ తేదీన ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగుస్తుంది. అయితే ఆ తేదీలోగానే ఎన్నికల కమిషన్ ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. నవంబర్ 15లోగా ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు కేవలం డే జర్నీ వందేభారత్ రైళ్లను మాత్రం నడుస్తున్నాయి. అయితే వందేభారత్ స్లీపర్ రైళ్ల వల్ల రాత్రి జర్నీ కూడా సుఖంగా సాగనున్నది. దీపావళి సీజన్ సందర్భంగా ఆ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ, పాట్నా మధ్య ప్రయాగ్‌రాజ్ మార్గంలో వెళ్లే వందేభారత్ రైలు కేవలం 11.5 గంటల్లో తన జర్నీ పూర్తి చేస్తుంది. అయితే ఇదే మార్గంలో వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు 23 గంటల సమయం పడుతోంది. బీఎంఈఎల్ కంపెనీ వందేభారత్ స్లీపర్ రైలును ఉత్పత్తి చేస్తున్నంది. ప్రస్తుతం రాజధాని ఎక్స్‌ప్రెస్, తేజస్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ట్రావల్ ఆప్షన్ల కంటే ఆధునిక రీతిలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెడుతున్నారు. ఆ రైలు గంటకు సుమారు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. వందేభారత్ స్లీపర్ రైళ్లలో కేవలం 16 కోచ్‌లు ఉంటాయి. వీటిల్లో 11 ఏసీ-3 -టైర్ కోచ్‌లు, రెండు ఏసీ 2 -టైర్, ఓ ఏసీ ఫస్ట్‌క్లాస్ కోచ్ ఉంటుంది. సెన్సార్ ఆధారిత ఇంటర్ కమ్యూనికేషన్ డోర్లు ఉన్నాయి.



# ఎన్నికల కోసం..
# పల్లెజనం చూపు

- అభివృద్ధి లేక కుంటుపడుతున్న గ్రామాలు
- అప్పులు మాకు తిప్పలాయే : గ్రామ కార్యదర్శులు

**ఖమ్మం జిల్లా బ్యూరో రాజముద్ర న్యూస్ 9 :** స్థానిక ఎలక్షన్ల కోసం పల్లె ప్రజలు ఎదురుచూస్తున్నారు గ్రామ పంచాయితీలో ఏ పని కావాలన్నా సర్పంచ్ కావాలి సర్పంచులు లేకపోవడంతో ఎలాంటి నిధులు గ్రామ పంచాయితీ లో లేక పోవడం వలన అభివృద్ధి కుంటుపడుతుందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి.ఓ పక్క గ్రామపంచాయతీ లకు ప్రత్యేక అధికారులను నిర్వహించిన ఫలితం లేదని విధులు కేవలం రికార్డులపై సంతకాలకే పరిమితమనే విమర్శలు జనంలో లేకపోలేదు. వివిధ శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారులకు ప్రభుత్వం పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ గా అదనపు బాధ్యతలు అప్పగించడంతో జనం సమస్యలు వినే తీరికగానీ, వాటిని దగ్గర ఉండి పరిష్కరించే చాన్స్ గానీ లేకపోయింది. దీంతో గ్రామీణ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పంచాయితీ ఎన్నికల వైపు చూస్తున్నారు. పంచాయితీలకు కొత్త పాలకవర్గాలు వస్తే తప్ప తమకు సంపూర్ణ న్యాయం జరగదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం. అవుతోంది. అందుకే గ్రామపంచాయితీల ఎన్నికల కోసం పల్లెప్రజలు ఎదురు చూస్తున్నారు

### పంచాయతీ కార్యదర్శులు ఆడిందే ఆట...పాడిందే పాట

గ్రామపంచాయితీలకు పాలకవర్గాలు లేకపోవడంతో ప్రస్తుతం పంచాయితీ కార్యదర్శులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతోందని చెప్పవచ్చు. ఐదే ళ్ళపాటు గ్రామపంచాయితీకి సంబం ధించిన ప్రజల పనులన్నీ దగ్గరుండి చేయించిన సర్పంచ్, వార్డుమెంబర్లు ఇప్పుడు లేకపోవడంతో పంచాయితీ కార్యదర్శులకు పనిభారం పెరిగినప్పటికీ సంపూర్ణ స్వేచ్ఛ లభించిందని తెలుస్తోంది. కొత్త ఇంటిపన్నులు, హెచ్చుతగ్గులు ఉన్న పాత ఇంటిపన్నుల సవరణలు, విద్యుత్ సప్లై కోసం నో అబ్జక్షన్ సర్టిఫికెట్స్, జననమరణ ధృవీక రణ పత్రాలు, సాల్వెన్సీ సర్టిఫికెట్స్, రహదారి పత్రాలు వంటివి గ్రామపంచాయితీలు ఇస్తున్నాయి. ఇపుడు వీటిని ఇవ్వడానికి కొందరు గ్రామపంచాయితీ కార్యదర్శులు చేతివాటం ప్రదర్శిస్తున్న ట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్పంచ్ లు లేకపోవడంతో కొందరు కార్యదర్శులు సామంత రాజుల్లా వ్యవహరిస్తున్నా ఎంపి ఓలు, ఎంపిడిఓలుగానీ పట్టించుకోవడంలేదనే విమర్శలు కోకొల్లలు. తిలాపాపం తలాపిరికెడు. అన్నట్లుగా కార్యదర్శుల కనెక్షన్లలో సదరు అధికారులకు కూడా వాటాలు ఉన్నట్లు జనం ఆరోపించడం గమనార్హం. అందుకే కోంత మంది కార్యదర్శులు వసూళ్ళ పర్వం గురించి ఉన్నతాధికారులు పట్టించుకోవడంలేదని జనం చెప్పుకుం టున్నారు. సక్రమంగా బిల్లులురాక కొందరు కార్యదర్శులు అప్పులు తెచ్చి పంచాయితీ పాలన నడిపిస్తుంటే మరికొందరు పంచాయితీల్లో కార్యదర్శులు కనకవర్షం కురుపిస్తున్నట్లు సమాచారం.

### మారుతున్న రాజకీయ సమీకరణాలు

గ్రామపంచాయితీ ఎన్నికలను రాష్ట ప్రభుత్వం సెప్టెంబర్ లేదా అక్టోబర్ మాసంలో పెట్టవచ్చనే అంచనాలతో పల్లెల్లో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. తెలంగాణలో అధికార కాంగ్రెస్ గాలి వీస్తోందని, అందుకే ఆ పార్టీ నుంచి గ్రామపంచాయితీ, మండల, జిల్లా పరిషత్, సొసైటీ ఎన్నికల్లో పోటీచేస్తే గెలుపు సునాయాసం అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ నాయకులు, తాజామాజీ ప్రజాప్రతినిధులు అంతా ముందుచూపుతో కాంగ్రెస్ గూటికి చేరినారు. నిన్నమొన్నటి వరకు వివిధ పార్టీల నుంచి రాజకీయ విరోధులుగా ఉన్న వారంతా తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇప్పుడు ఒకే పార్టీ మిత్రులుగా మారిపోతున్నారు. అయితే మనుషులు కలిసి నంత ఈజీగా మనసులు కలవడంలేదు. ఎన్నికల వరకు పార్టీని తిట్టిపోసిన వారు అదే పార్టీలో చేరడం కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు మింగుడుపడటంలేదు. ఈ నేపథ్యంలో పాతకొత్త నడుమ కాంగ్రెస్ 'స్థానిక' టిక్కెట్ల పంచాయితీ తప్పేలా లేదు. కెసిఆర్ చేసిన తప్పిదమే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా చేస్తోంది. ప్రతిపక్షాల లీడర్లను, ముఖ్య క్యాడర్ని పార్టీలో చేర్చుకుంటే ఇక రాజకీయంగా తిరుగుండదు అనుకొని కెసిఆర్ వలసలను ప్రోత్సహించారు. కానీ ఆ వలసలే గ్రూపు విభేదాలకు దారితీసి బిఆర్ఎస్ కొంపముంచినట్లుగా తేటతెల్లమైంది. ఇప్పుడు రేవంత్ సర్కార్ కూడా బిఆర్ఎస్ ను బలహీనపర్చడం కోసం వలసలను ప్రోత్సహిస్తోంది. బెల్లం దగ్గరకు ఈగలు చేరినట్లు.. అధికారం అనుభవించడం కోసం బిఆర్ఎస్ తో సహా ఇతర పార్టీల నుంచి గుంపులు గుంపులుగా కాంగ్రెస్ లో చేరినారు. ఈ వలస పక్షులు ఐదేళ్ళు అధికారం అనుభవించి మళ్ళీ వచ్చే ఎన్నికలనాటికి అప్పటి రాజకీయ పరిస్థితులను బట్టి బిజెపి, బిఆర్ఎస్ గూటికి చేరినా ఆశ్చర్యం లేదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



# మెడికల్ కళాశాలకు భౌతిక కాయం అందజేయడం హర్షణీయం

### టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చనిపోవడం కుటుంబానికి తీరనిలోటని,తన మాతృమూర్తి భౌతిక గాయాన్ని సూర్యాపేట మెడికల్ కళాశాలకు అందించడం అభినందించదగ్గ విషయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇటీవల మరణించిన బంటు కృష్ణ మాతృమూర్తి బంటు బుచ్చమ్మ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి రమేష్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు.బంటు కృష్ణ ను,ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ మరణానంతరం కూడా తన భౌతిక కాయం వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఒక ప్రగతికరమైన ఆలోచనతో ముందుకు పోవడం ప్రతి వారికి ఆదర్శనీయమన్నారు.బంటు బుచ్చమ్మ చిన్నతనం నుండి ఎన్నో కష్టాలు పడుతూ ఒక కూలి మేస్త్రిగా తన భర్త బంటు సైదులు సహకారంతో తన కుమారుడు కృష్ణను ఉన్నత చదువులు చదివించి జర్నలిజంలో డాక్టరేట్ తో పాటు సూర్యాపేట జిల్లాకే కాకుండా ఇతరులకు ఆదర్శంగా బంగారు పతకాని సాధించి అరుదైన ఘనతను సాధించే విధంగా తీర్చిదిద్దిన బంటు బుచ్చమ్మ చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటన్నారు. ఇంకా పటేల్ రమేష్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న,వెలుగు వెంకన్న,తండు శ్రీనివాస్,యాట ఉపేందర్,పిల్లల రమేష్ నాయుడు తదితరులు ఉన్నారు.

# రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ



**ఖమ్మం జిల్లా బ్యూరో రాజముద్ర న్యూస్ సెప్టెంబర్ 9 : కూసుమంచి :** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం%-%నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం%-%పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం%-%ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. "ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం" అని మంత్రి తెలిపారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మె-త్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం" అని గుర్తు చేశారు. ఇండ్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు.

# పాలేరు చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఉచిత షూస్ పంపిణీ


### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం



**ఖమ్మం జిల్లా బ్యూరో రాజముద్ర న్యూస్ సెప్టెంబర్ 9 :** పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది.మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ " మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు.

# థైరాయిడ్ 100 ఎంజి తప్ప మిగతా ఎంజి అందుబాటులో లేని ప్రభుత్వ ఆసుపత్రులు

- థైరాయిడ్ పర్సెంటేజీల అనుగుణంగా మాత్రలు అందుబాటులో ఉండాలి
- సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో బిపి, షుగర్ వ్యాధులతోపాటు థైరాయిడ్ కూడా సాధారణంగా చాలామందికి రావటం అనేది సోంచనీయంగా మారింది. ఒకప్పుడు థైరాయిడ్ అనేది చాలా తక్కువ మందిలో ఉండే వ్యాధి నేడు ప్రతి గ్రామంలో వ్యాపించింది. థైరాయిడ్ సమస్యను గ్రామీణ ప్రాంతాల్లోని సాధారణ ప్రజలు ఎదు-ర్కోవాలంటే సమస్యగా నెలకొంది. ఇలాంటి పరిస్థితులలో బీపీ, షుగర్ మాత్రలు ఆసుపత్రులలో ఏవిధంగా అయితే లభిస్తున్నాయో అదేవిధంగా థైరాయిడ్ మాత్రలు కూడా అన్ని రకాల ఎంజీలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలు కోరారు. థైరాయిడ్ ఎంత పర్సంటేజీ ఉన్న 100 ఎం జి మాత్రమే ప్రభుత్వాసుపత్రిలో థైరాయిడ్ మాత్రలు లభిస్తున్నాయని వికారాబాద్ జిల్లా పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా పరిధిలోని ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రులలో షుగర్ మాత్రలు, బీపీ మాత్రలు లభించిన విధంగానే థైరాయిడ్ మాత్రలు కూడా అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. థైరాయిడ్ పర్సంటేజీ ఎంత ఉన్నా కానీ 100 ఎం జి మాత్రలు ఇవ్వడం ఇబ్బందికరంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. 25 ఎం.జి మాత్రలు వాడవలసి వస్తే 100 ఎం జి మాత్రను ఎలా ఉపయోగించుకోవాలని తెలిపారు. 100 ఎం జి మాత్రలు తప్ప మిగతా ఎంజీల మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంటున్నయా లేదా అనే విషయాన్ని కూడా అధికారులు ఒకసారి పరిశీలించాలని కోరారు. 25 నుండి 100 లోపు ఎంజీల మాత్రలు అసలు వస్తున్నాయా లేదా తెలియడం లేదని ఆరోపించారు. సామాన్య ప్రజలకు బీపీ, షుగర్ మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రిలలో అందించినట్లు థైరాయిడ్ మాత్రం కూడా అందించాలని కోరారు.

# ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం

### పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ సత్య ప్రసాద్

- పీఎం శ్రీ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు
- కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవాన్ని జరుపుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



**మేడిపల్లి, రాజముద్ర న్యూస్:** ప్రజా చైతన్యమే లక్ష్యంగా మహాకవి కాళోజీ నారాయణ రావు రచనలు సాహితీవేత్తగా సమాజానికి



ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పీఎం శ్రీ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్య ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111వ జయంతి సందర్భంగా పి ఎం శ్రీ మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రజాకవి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి అని అన్నారు. ప్రజాకవి కాళోజీ నారాయణరావును యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు ఎల్ సత్య ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కార్యాలయంలో కాళోజి జయంతి

**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కల్లెక్ట్రేట్ కార్యాలయ సమావేశము హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి. పుట్టుక చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం, పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్తానిక సమస్తలు సుదీర్, ట్రైని కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం జిల్లా బ్యూరో రాజముద్ర న్యూస్ సెప్టెంబర్ 9 :** ప్రజా చైతన్యమే లక్ష్యంగా మహాకవి కాళోజీ నారాయణ రావు రచనలు సాహితీవేత్తగా సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ప్రజాకవి కాళోజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి అని, పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి అని అన్నారు. ప్రజాకవి కాళోజీ నారా యణరావును యువత ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### నవాబుపేట్ మండల వైద్య అధికారి డాక్టర్ రోహిత్



**వికారాబాద్, రాజముద్ర న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నవాబుపేట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రోహిత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాల కారణంగా చిన్నపిల్లలు ముఖ్యంగా జలుబు, జ్వరం, దగ్గు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. చిన్నపిల్లల్లో ఈ లక్షణాలు కనిపించిన వెంటనే తల్లిదండ్రులు ఆలస్యం చేయకుండా దగ్గరలోని డాక్టర్ ను సంప్రదించాలని తెలిపారు. జలుబు, జ్వరము, దగ్గు వంటి వ్యాధులు వచ్చినప్పుడు నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. వ్యాధులు తీవ్ర రూపం దాల్చకముందే మొదటి దశలోనే వైద్యం అందే విధంగా చూడాలన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధురాలు నర్సమ్మ కు నివాళి

**వలిగొండ రాజముద్ర న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో స్వాతంత్ర సమరయోధురాలు వడ్డెమాని నర్సమ్మ(96) సోమవారం రోజున మరణించడం జరిగింది. ఆమె పార్థివ దేహానికి గ్రామ సిపిఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ నాటి స్వాతంత్రోద్యమ కాలంలో రజాకారులను తరిమికొట్టడంలో నర్సమ్మ పాత్ర ఎంతో ఉన్నదని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# యూరియా కష్టాలు - అన్నదాతలపై నిర్లక్ష్యం!

### రైతుల రోదనలు విననివి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలా?

**మానకొండూర్, సెప్టెంబర్ 9:** ఖరీఫ్ సీజన్ రైతుల పాలిట శాపమైపోతోంది. విత్తనాలు వేసి పచ్చగా పండుతున్న పంటల కోసం అన్నదాతలు చెమటోడ్చి కష్టపడుతున్నారు. కానీ ఆ పంటలకు ప్రాణం పోసే యూరియా కోసం మాత్రం క్యూలైన్లలో నిలబడి అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గోదాముల చుట్టూ తిరిగి చివరికి ఒకటి రెండు బస్తాలతో సరిపెట్టుకోవడం లేదా పూర్తిగా దొరకక నిరాశతో ఇంటి బాట పట్టడం రైతన్నల దైనందిన గాథగా మారింది. మంగళవారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్, మెట్‌పల్లి సహకార సంఘాల మొలంగూరు గోదాములకు యూరియా వచ్చిందన్న సమాచారం తెలిసిన క్షణంలోనే వందలాది మంది రైతులు అక్కడికి తరలివచ్చారు. పెద్ద ఎత్తున క్యూలైన్లు, పంటకు సమయానికి యూరియా అందకపోతే దిగుబడులు దెబ్బతింటాయి.





## జిల్లా ఎస్పీ కార్యాలయంలో కాళోజి జయంతి

**సూర్యాపేట,రాజముద్ర న్యూస్:** ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను పోలీసు కార్యాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు ఘటించడం జరిగినది. కాలోజి నారాయణరావు తన కవితలతో ప్రజలను ప్రభావితం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం నందు స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు వెల్ఫేర్ ఆర్ఎస్ఐ సాయికుమార్ అడ్మిన్ ఆర్ఎస్ఐ అశోక్ సిసిసి సిబ్బంది ఏఆర్ఎస్ఐ లు పాల్గొన్నారు.

### కానిస్టేబుల్‌కి మనోధైర్యం కల్పించిన ఎస్పీ

విధుల నిర్వహణలో గాయాలైన కోదాడ పట్టణ కానిస్టేబుల్ నరేష్ ను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నరసింహ పరామర్శించి అతని అవసరాల దృష్ట్యా ఆర్థిక సాయం అందించడం జరిగినది. విధుల నిర్వహణలో ధైర్యంగా ఉండాలని ఎలాంటి అవాంతరాలు వచ్చిన పోలీసు సిబ్బందికి జిల్లా పోలీస్ అండగా ఉంటుంది అని తెలిపారు సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి లు రవీందర్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,ఏ ఓ మంజు భార్గవి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంఘం అధ్యక్షులు రాంచందర్ గౌడ్,ఆర్ఎస్ఐలు అశోక్,సాయిరాం,కానిస్టేబుల్స్ కొండలు,సుధాకర్ ఉన్నారు.



### మధురానగర్ గణనాథుడి

## లడ్డు ధర రూ. 2,11, 000

- చిల్డ్రన్ గణేశ్ అసోసియేషన్ మధురానగర్ జి, హెచ్ బ్లాక్ లో కొలువైన గణనాథుడు
- తన పుట్టినరోజునే గణనాధుని లడ్డు వేలంపాటలో రూ. 2,11,000/- లకు దక్కించుకున్న కృష్ణ చైతన్య
- కృష్ణ చైతన్యకు పేరుపేరునా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిల్డ్రన్ గణేష్ అసోసియేషన్ సభ్యులు

**మధురానగర్, రాజముద్ర న్యూస్:** తన పుట్టినరోజున 11 రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాధుని లడ్డు వేలంలో దక్కించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని కృష్ణ చైతన్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు మధురా నగర్ జి, హెచ్ బ్లాకులో చిల్డ్రన్ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుడు ప్రతినిత్యం 11 రోజులపాటు భక్తులచే విశేషమైన పూజలందుకొని నిమజ్జనానికి తరలించే క్రమంలో గణనాధుని చేతిలోని లడ్డును వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో హెచ్ బ్లాక్ లో నివాసముంటున్న కృష్ణ చైతన్య అనే వ్యక్తి గణనాధుని లడ్డూను రూ. 2,11,000/- లకు వేలంపాటలో దక్కించుకున్నారు. విశేషం ఏమంటే తన పుట్టినరోజునే గణనాధుని లడ్డూను దక్కించుకోవడం ఆనందంగా ఉందని కృష్ణ చైతన్య తెలిపారు. చిల్డ్రన్ గణేష్ అసోసియేషన్ సభ్యులందరూ కృష్ణ చైతన్యకు పేరుపేరునా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన ప్రభుత్వం

### 62 మందికి రూ.19.97 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూర్, సెప్టెంబర్ 9:** పేదల కష్టసుఖాల్లో అండగా నిలిచి భరోసా కల్పించడమే ప్రభుత్వ అసలు ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 62 మందికి రూ.19.97 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అలాగే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మరో 17 మందికి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్య చికిత్సల కోసం పేద కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను తీర్చడానికి సీఎంఆర్ఎఫ్ ఒక పెద్ద భరోసాగా మారింది. ప్రభుత్వం పూర్తిగా ఖర్చులను భరించలేకపోయినా కనీసం అవసర సమయంలో పేదలతో అండగా నిలుస్తోంది. ప్రజల మేలు, సంక్షేమం, జీవన ప్రమాణాల మెరుగుదలే మా లక్ష్యం అని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, చౌకధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ – ఇవన్నీ పేదలకు నిజమైన ఊరట కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. "ప్రజల సంక్షేమమే మన ప్రభుత్వ పునాది. ప్రతి అర్హుడి దాకా పథకాల ప్రయోజనాలు చేరేలా అందరూ సహకరించాలి" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, అనభేరి రాధాకిషన్ రావు, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, జి.సంపత్ రెడ్డి, గుంటి మల్లేశ్, పెంట వినోద్ కుమార్, కాసర్ల సంపత్, వీర చంద్రారెడ్డి, కంది అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో

## మౌళిక వసతులపై ప్రత్యేక దృష్టి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సిఎం



**ఖమ్మం జిల్లా బ్యూరో రాజముద్ర న్యూస్ సెప్టెంబర్ 09:** గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పనపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్కమల్లు మంగళవారం మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎర్రుపాలెం ఎస్సీ కాలనీలో 45 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, పెద్ద గోపవరం గ్రామంలో 12 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు, పెద్ద గోపవరం గ్రామం ఎస్సీ కాలనీలో 85 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బుచ్చిరెడ్డి పాలెం గ్రామం ఎస్సీ కాలనీలో 40 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, బనిగండ్లపాడు గ్రామం ఎస్సీ కాలనీలో కోటి 75 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, అయ్యవారిగూడెం ఎస్సీ కాలనీలో 55 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలకు, భీమవరం గ్రామంలో 20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. డిప్యూటీ సీఎం పర్యటనకు గ్రామాల్లో జనం తరలివచ్చి డప్పు చప్పులు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలో డిప్యూటీ సీఎంపై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతుల కల్పన ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. మధిర నియోజకవర్గం ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసుకునే దిశగా కార్యాచరణ అమలు చేస్తున్నామని, శాశ్వత అభివృద్ధి ప్రణాళికలో భాగంగా ప్రతి గ్రామానికి ఆధునిక మౌళిక వసతులను పూర్తి స్థాయిలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని, నియోజకవర్గ ప్రజల అవసరాలు దృష్టిలో పెట్టుకుని వివిధ ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేసే కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజా ప్రభుత్వం ఆలోచిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు.

### మధిర నియోజకవర్గం అభివృద్ధి పనులపై డిప్యూటీ సీఎం సమీక్ష

మధ్యాహ్నం బనిగండ్లపాడులో భోజన విరామం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి రెవిన్యూ, ఫారెస్ట్, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, పర్యాటకశాఖ అధికారులతో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, వాటి పూర్తికి అధికారులు చేపట్టాల్సిన చర్యలు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఎర్రుపాలెం మండలంలో మామునూరు గ్రామ పరిధిలోని ఇనిద్రమ్మ చెరువును డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రత్యేకంగా ట్రాక్టర్ పై వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్, డీపీఓ ఆశాలత, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఎం. ఉషా శారద, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

### 128 ఎకరాల

## ప్రభుత్వ భూమిని కాపాడండి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి

- ప్రజా భవన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన శ్రీనివాస్ రెడ్డి
- లోకాయుక్తలో సైతం ఫిర్యాదు (81/599/2025)
- దొడ్డి దారిన రూ. 1000/- లకు సేల్ సర్టిఫికెట్ పొంది ఆకాశ హర్మ్యాలను నిర్మిస్తూ కోట్లు దండుకుంటున్న కబ్జాదారులు
- ప్రభుత్వ భూమిని స్వాధీనపరుచుకోవాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరిన శ్రీనివాస్ రెడ్డి



**కూకట్పల్లి, రాజముద్ర న్యూస్:** గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దొడ్డి దారిన కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ భూమిపై రూ. 1000/- సేల్ సర్టిఫికెట్ పొంది ఆకాశ



హర్మ్యాలను నిర్మిస్తున్న భూ కబ్జాకోరులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనపరుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, 10వ డివిజన్ ఇన్చార్జ్ చింతల శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రజా భవన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని కూకట్పల్లి గ్రామ శివారు లోని సర్వే నంబర్లు 627, 629 లో గల భూమి 81.02 ఎకరాలు అదేవిధంగా 1011/1, 1011/2, 1011/3, 1011/4, 1011/12 లోగల ప్రభుత్వ భూమి18.38 మొత్తం 100 ఎకరాల పైబడి గత బిఆర్ఎస్ ప్రభుత్వము 2021లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అప్పటి కలెక్టర్ రూ 1000/- కి (ఇండియన్ డిటోనేటర్ లిమిటెడ్) ప్రస్తుతం జీవోసీఎల్ కంపెనీ వారికి సేల్ సర్టిఫికెట్ ఇచ్చారు. దాన్ని ఆధారంగా చేసుకొని సదరు కంపెనీ ప్రభుత్వ భూమిలో ఆకాశ హర్మ్యాలను నిర్మిస్తూ కోట్లాది రూపాయలను ప్రభుత్వానికి దక్కకుండా వెనకేసుకున్నారని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. సుమారు 128 ఎకరాల ప్రభుత్వభూమిని వేలకోట్లకు అమ్ముకొని సొంతంగా ఆ ప్రభుత్వ స్థలంలో బహుళ అంతస్తుల ఆకాశ హర్మ్యాలను నిర్మిస్తూ కోట్లాది రూపాయలు వెనకేసుకొని డాబు ప్రదర్శిస్తున్నారని తెలిపారు. గత జూన్ నెలలో లోకాయుక్తలో ప్రభుత్వ భూమిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని లోకాయుక్త రిజిస్ట్రార్ రఘునాథ్ రెడ్డి ప్రభుత్వ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ కు జూలై నెలలో భూమిని పరిశీలించాలని ఆదేశించారని అన్నారు. 2021 లో కలెక్టర్ సంతకం చేసిన ఎండార్స్మెంట్, అప్పటి కూకట్పల్లి తహసిల్దార్ సంతకం చేసిన నకలు కాపీలు, లోకాయుక్త ఫిర్యాదు, రిజిస్ట్రార్ సిఫారసు లెటర్ అన్నింటిని జత చేసి ప్రజాభవన్లో సమర్పించానని తెలిపారు. వీలు కల్పించుకొని స్వయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పూర్తి వివరాలను అందజేస్తానని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఇట్టి భూమిపై త్వరితగతిన విచారించి ఆ యొక్క భూమిని స్వాధీనం చేసుకొని ప్రజా అవసరాల కొరకు వినియోగించాలని కోరారు.

### ప్రజల్లో చైతన్యం నింపిన కాళోజీ

#### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, సెప్టెంబర్ 9 :** ప్రజాకవి కాళోజీ నారాయణరావు తన కవిత్వం, రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని, సామాజిక మార్పు కోసం కలంతో పోరాడారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పద్మవిభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఆయన ప్రతి పద్యంలో ప్రజా మనసును తాకే ఆవేశం, ఆవేదన, ఆశయం కనిపిస్తుంది. తెలంగాణ భాషా, సాహిత్య సేవకే కాకుండా అణచివేత, అన్యాయాలపై ధిక్కార స్వరం వినిపించిన గొప్ప వ్యక్తి కాళోజీ. ఆయన మార్గదర్శ కత్వాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.




## నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి

### మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

- మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, నాయకులు
- జన్మదినాన్ని పురస్కరించుకొని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీర్వాదం పొందిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



**పీర్జాదిగూడ, రాజముద్ర న్యూస్:** మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి ప్రజలకు మరింతగా సేవ చేసే భాగ్యం ఆ దేవదేవుడు కలిగించాలని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి "కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం ప్రత్యేక పూజలు చేశారు. వారితో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడుప్పల్ ప్రధాన కార్యదర్శి మీసాలకృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, ఘట్కేసర్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, తదితరులు తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రత్యేక దర్శనం చేసుకొని స్వామివారి ఆశీస్సులు పొందారు.




## ఆర్‌టిసి కొత్త పథకం యాత్రాదానం

- బర్త్‌డే రోజు పేదలకు పుణ్యతీర్థ సందర్శన
- పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టిజిఎస్ ఆర్‌టిసి శ్రీకారం చుట్టింది. వ్యక్తుల పుట్టిన రోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభ కార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహార యాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా వారికి ఆర్‌టిసి బస్సు సదుపాయం కల్పిస్తుంది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంగళవారం యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తో పాటు– ఈడీలు మునిశేఖర్, రాజశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, హెచ్‌ఓడీలు శ్రీధర్, శ్రీదేవి, ఉషాదేవి, ప్రభులత, కవిత, తదితరులు పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు– చేసింది. వ్యక్తులతో పాటు– ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్‌జిఓలు స్పాన్సర్ చేసి అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటు–ంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఎసి, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు– చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటు–ంది.

### ఆర్‌టిసి హెల్ప్ లైన్ నంబర్లు

స్థానిక ఆర్‌టిసి డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు. ఆర్‌టిసి హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000, 040 23450033 కాల్ చేసి సమాచారం ఇస్తే సంబధిత ఆర్‌టిసి అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు. యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తెస్తున్న ఆర్‌టిసి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటు–ందని, అలాంటి వారికి యాత్రాదానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ–లో భాగంగా టిజిఎస్ ఆర్‌టిసి యాత్రానిధికి విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తులు కూడా తమ ప్రత్యేకమైన, ఆనందదాయమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులకు యాత్రలను దానం చేసి తమ ఉదారతను చాటు–కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం క్షేత్ర స్థాయిలో విజయవంతం చేయడంలో ఆర్‌టిసి సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన ర్వాణా సేవలను అందించడంతో పాటు– సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తోందని ఆయన వెల్లడించారు. ఇది సామాజిక సేవ మాత్రమే కాదని, సాంస్కృతిక విలువల పరిరక్షణతో పాటు– సమాజానికి ఇచ్చే మానవత్వపు బహుమతి అని, అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, నిరుపేద విద్యార్థులను విహారయాత్రకు తీసుకెళ్లడం ద్వారా వారికి జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుందన్నారు. ఇది ఆధ్యాత్మిక ఆనందంతో పాటు– సాంస్కృతిక అవగాహనను కలిగిస్తుంది. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కోరారు. ముఖ్యంగా సమాజ హితానికి ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జిఓలు యాత్రాదానాన్ని వినియోగించుకోవాలన్నారు. యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్‌టిసి ఎండి సజ్జనార్ చెరో లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఈ విరాళానికి సంబందించిన చెక్ లను ఆర్‌టిసి ఉన్నతాధికారులకు అందజేశారు.

# భారత్‌లో 'స్టార్‌గేట్'.. దిగ్గజ డేటా సంస్థలతో ఓపెన్ ఏఐ చర్చలు




అమెరికాకు చెందిన కృత్రిమ మేధ సంస్థ ఓపెన్ ఏఐ భారత్‌లోని డేటా సెంటర్ల కంపెనీలతో చర్చలు జరుపుతోంది. వీటిల్లో సిఫీ టెక్నాలజీస్, యట్టా డేటా సర్వీసెస్, ఈ2ఈ నెట్‌వర్క్స్, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా చేపట్టిన గ్లోబల్ జాయింట్ వెంచర్ స్టార్‌గేట్‌ను భారత్‌కు తీసుకురావడంలో భాగంగా ఇవి జరుగుతున్నాయి. మరోవైపు ఓపెన్ ఏఐ గత ఆరు నెలలుగా చమురు, టెలికాం రంగ సంస్థ రిలయన్స్‌తో కూడా చర్చలు జరుపుతోంది. ఈవిషయాన్ని ఆ సంస్థే వెల్లడించింది. ఇప్పటికే రిలయన్స్ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను జామ్‌నగర్‌లో నిర్మించేందుకు సిద్ధమైంది. మరోవైపు రిలయన్స్, ఓపెన్ ఏఐ ఎటువంటి బహిరంగ ప్రకటన చేయలేదు. ప్రస్తుతం చర్చలు డేటా కంపెనీల ఏర్పాటు, వాటికి అవసరమైన విద్యుత్తు, ఇతర సరఫరాల లభ్యత వంటి వాటిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. స్టార్‌గేట్ ప్రాజెక్టును తమ దేశానికి తీసుకురావాలని కొన్నాళ్ల క్రితం భారత ప్రభుత్వం ఓపెన్ ఏఐను కోరింది. భారతీయుల డేటాను స్థానికంగా ఉంచేటట్లు చేయడమే దీని లక్ష్యం. ఈనేపథ్యంలో తాజాగా చర్చలు మొదలయ్యాయి. భారత ప్రభుత్వం కూడా దీనిలో కొన్ని బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలుస్తోంది. భారతదేశం ఓపెన్ ఏఐకు కీలక మార్కెట్‌గా ఎదుగుతోంది. భవిష్యత్తులో దానికి అత్యధిక ఆదాయం కూడా ఇక్కడినుంచే లభించనుంది. ఈ క్రమంలో ఆ కంపెనీలో భాగమైన స్టార్‌గేట్ ప్రాజెక్టులో చెప్పుకోదగిన వాటాను భారత్‌లో పెట్టాల్సిఉ ంటుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఆ సంస్థ కూడా ప్రజల డేటాను స్టోర్ చేయడం, ప్రాసెస్ చేయడం లాంటివి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, ఏడబ్ల్యూఎస్ వంటి కంపెనీలు భారత్‌లో భారీ డేటా సెంటర్లను నిర్వహిస్తున్నాయి.






## పాత స్టాక్‌కూ కొత్త ధర

### జీఎస్టీ రేట్లపై కేంద్రం కీలక నిర్ణయం

వస్తు, సేవలు పన్ను రేట్లకు సంబంధించి అటు వినియోగదారులకు, ఇటు కంపెనీలకు ఊరటనిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పాత స్టాక్‌కూ గరిష్ఠ రిటైల్ ధరను సవరించే అవకాశం కల్పించింది. దీంతో కొత్త స్టాక్ వచ్చేంత వరకూ వేచి చూడాల్సిన అవసరం లేకుండా.. పాత స్టాక్ ధరలు కూడా తగ్గనున్నాయి. దీనివల్ల ముఖ్యంగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుంది. జీఎస్టీ శ్లాబులకు సంబంధించి ఇటీవల జీఎస్టీ కౌన్సిల్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇకపై 5, 18 శాతం శ్లాబ్‌లు మాత్రమే ఉండనున్నాయి. దీంతో నిత్యం వినియోగించే వస్తువులు ఈ రెండు శ్లాబుల పరిధిలోనే ఉండనున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి మార్పులు అమల్లోకి రానున్నాయి. అయితే, ఇప్పటికే పెద్దఎత్తున స్టాక్ మార్కెట్‌లోకి వెళ్లిపోయిన నేపథ్యంలో జీఎస్టీ రేట్ల సవరణ వల్ల కలిగే ప్రయోజనం వినియోగదారులకు చేరడానికి ఇంకాస్త సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో అమ్ముడు కాని స్టాక్‌కూ సవరించిన ఎమ్మార్పీని నిర్ణయించుకోవచ్చంటూ తయారీదారులు, ప్యాకర్స్, దిగుమతిదారులకు కేంద్రం అవకాశం కల్పించింది. సవరించిన ఎమ్మార్పీని స్టాంపింగ్, స్టిక్కర్ లేదా ఆన్‌లైన్ ప్రింటింగ్ ద్వారా మార్చుకోవచ్చని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. పాత ఎమ్మార్పీని కొనసాగించాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పన్ను తగ్గింపు/పెంపునకు అనుగుణంగా సవరించిన ధర ఉండాలని పేర్కొంది. ఈ మేరకు పత్రికా ప్రకటన ఇవ్వాలని తయారీదారులు, ప్యాకర్లకు సూచించింది. స్టాక్ పూర్తయ్యేంత వరకు లేదా డిసెంబర్ 31 వరకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టంచేసింది. మరోవైపు కొన్ని కంపెనీలు వస్తువు ధరను తగ్గించకుండా బరువుల్లో మార్పులు చేస్తుంటాయి. ఎక్కువగా రూ.10, 20 ప్రైస్ ట్యాగ్ ఉన్న ఉత్పత్తుల విషయంలో ఇలా వ్యవహరిస్తుంటాయి.







## ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో

# బరిలోకి టీమిండియా

- గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు
- తుది జట్టులో జితేశ్ శర్మకు అవకాశం దక్కేనా?
- కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే..!?
- ఆసియా కప్ పై టీమిండియా తీవ్ర కసరత్తు

ఆసియా కప్‌లో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశ ఎదురు కానుంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ ఒక స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. వరుణ్ చక్రవర్తి స్పిన్ బాధ్యతలు చేపట్టనుండగా, ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, శివమ్ దుబే కూడా జట్టులో స్థానం సంపాదించారు. సంజూ శాంసన్‌ను కాదని జితేశ్ శర్మకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. టీమిండియా మిస్టీరియస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కి మళ్లీ మొండిచేయే దక్కనుంది. ఆసియా కప్ టీమిండియా ఆరంభ మ్యాచ్‌లో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌లో ఆడిన తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడిందే లేదు. అయితే, దుబాయ్ వేదికగా జరిగే ఆసియా కప్‌లో అయినా తన సత్తా చూపాలని కుల్దీప్ భావించినా.. ఇక్కడా నిరాశే మిగిలేట్టు ఉంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ కేవలం ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగాలని అనుకుంటోంది. ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ – యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌లో టీమిండియా స్పిన్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే ఉంటాడని తెలుస్తోంది. వరుణ్‌తో పాటు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా బౌలింగ్ చేయనున్నాడు. ఇంకా అవసరమైతే అభిషేక్ శర్మ సేవలు కూడా ఉపయోగించుకుంటామని బీసీసీఐ గతంలోనే చెప్పింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ 11లో ఉండడు అనే చెబుతున్నాడు. "అతను చాలా ప్రొఫెషనల్ అథ్లెట్. ఇంగ్లండ్ టూర్‌లో మ్యాచ్‌లు ఆడకపోయినా నిరంతరం కష్టపడ్డాడు. అతను తన శిక్షణలో దృష్టి పెట్టి, లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నాడు. ఇప్పుడు మన చేతిలో ఉన్నది ట్రైనింగ్ సమయంలో గడిపే ప్రతి ఓవర్‌కి అర్థవంతమైన ఉద్దేశం ఇవ్వడం మాత్రమే" అని మోర్కెల్ అన్నాడు.టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో ఆల్‌రౌండర్లదే హవాగా మారింది. స్పిన్ ఆల్‌రౌండర్, పేస్ ఆల్‌రౌండర్లనే ప్లేయింగ్ 11లో ఎంపిక చేస్తున్నారు. కేవలం టీ20లే కాకుండా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా గంభీర్ ఇదే వ్యూహాన్ని అమలు చేసి వాషింగ్టన్ సుందర్‌కి ఛాన్స్ ఇచ్చాడు. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌తో పాటు శివమ్ దుబేని మూడో ఆల్‌రౌండర్‌గా ఫిట్ చేస్తున్నారు. రవీంద్ర జడేజా టీ20ల నుంచి రిటైర్డ్ అయిన తర్వాత ఆ స్థానాన్ని దుబేతో ఫిల్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరగనున్న తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి యువ ఆటగాడు జితేశ్‌ని బరిలోకి దింపాలని టీమిండియా చూస్తోంది. నెట్ సెషన్‌లో కనిపించిన దాని ప్రకారం జితేశ్‌తో ఎక్కువ కీపింగ్ ప్రాక్టీస్ చేయించారు. సంజూ ఓపెనర్ స్థానాన్ని శుభమన్ గిల్‌తో భర్తీ చేసి జితేశ్‌ను నెంబర్ 7లో ఆడించాలని గౌతమ్ గంభీర్ చూస్తున్నట్లు అర్థమవుతోంది. బౌలింగ్ విభాగంలో జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ మెయిన్ సీమర్లుగా రానున్నారు. మూడో పేసర్‌గా హర్షిత్ రాణా ఎంపికపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. మొదటి మ్యాచ్ నుంచే రాణాని ఎంపిక చేయడం ఎందుకనే ఆలోచనలో బీసీసీఐ ఉంది. మొత్తం మీద ముగ్గురు సీమర్లు, ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో టీమిండియా రేపు యూఏఈపై బరిలోకి దిగనుంది.



## కేకేఆర్‌లో నాకు గౌరవం దక్కలేదు

- అందుకే కేకేఆర్ నుండి బయటకు వచ్చా
- శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు

ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ ఆ వెంటనే జట్టును వీడాడు. అసలు కేకేఆర్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడని అప్పట్లో తెగ రూమర్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వాటన్నింటికి క్లారిటీ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభించిన గౌరవం కేకేఆర్‌లో లేదని తెలిపాడు. పంజాబ్ జట్టులో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలిగానని, కేకేఆర్‌లో మాత్రం చర్చల్లో భాగస్వామినే కానీ పూర్తి స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న శ్రేయాస్ అయ్యర్.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కి ట్రోఫీ అందించి బయటకొచ్చాడు. కేకేఆర్ ఫ్రాంఛైజీనే అయ్యర్‌ని వదిలేసిందని కొందరు అంటుంటే.. తానే బయటకు వచ్చానని శ్రేయాస్ అయ్యర్ అంటున్నాడు. పంజాబ్ కింగ్స్‌లో దక్కిన గౌరవం.. కేకేఆర్‌లో లేదంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చి వెంట్రుకవాసిలో టైటిల్‌ను కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్ .. కేకేఆర్‌లో తాను పూర్తిగా ఇమడలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. చర్చల్లో భాగంగా మాత్రమే ఉన్నానని, కానీ పూర్తి స్థాయి స్వేచ్ఛ దక్కలేదని చెప్పాడు. అయితే, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు మాత్రం తన మాట వినాలనే తపన చూపారని.. అందుకే కెప్టెన్సీలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నానంటూ వెల్లడించాడు. నేను కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టుకు చాలా ఇస్తాను. నాకు గౌరవం దక్కితేనే అన్నీ సాధ్యమవుతాయి. పంజాబ్ కింగ్స్‌లో అదే జరిగింది. అక్కడ కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. అందరూ నాకు అండగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో జట్టులో చేరినప్పుడు వాళ్లంతా నా మాట వినాలనే తపన చూయించారు. ఆ కారణంతోనే మైదానంలో, బయటా నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలిగాను. మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో పాల్గొని వ్యూహాత్మకంగా సహకరించడం నాకు చాలా ఇష్టం" అని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్ బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, తాను తీసుకున్న నిర్ణయం వెనుక తెలియని బాధ ఉందని శ్రేయాస్ మాటల్లోనే తెలిసింది. కేకేఆర్‌లో కెప్టెన్‌గా వ్యవహరించినప్పటికీ, పంజాబ్‌లోలా పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేకేఆర్‌లో నేను చర్చల్లో భాగమే అయినా.. పూర్తిగా ఇమడలేక పోయాను. కానీ ఇప్పుడు ఉన్న స్థాయికి రావడానికి మాత్రం చాలా కష్టపడ్డాను అని శ్రేయాస్ అయ్యర్ వెల్లడించాడు. ఐపీఎల్, దేశవాళీ, వన్డే క్రికెట్‌లో రాణించిన శ్రేయాస్ అయ్యర్‌ను బీసీసీఐ పూర్తి స్థాయిలో గుర్తించకపోవడం బాధాకరం. ఐపీఎల్ తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఛాన్స్ ఇవ్వని బీసీసీఐ, ఆసియా కప్ 2025 స్క్వాడ్‌లో కూడా మొండిచేయి చూయించింది. శ్రేయాస్‌ను కావాలనే పక్కనబెడుతున్నారన్న విమర్శలు ఎక్కువవ్వడంతో.. ఆస్ట్రేలియా ఏతో జరిగే అనధికారిక నాలుగు రోజుల టెస్టు సిరీస్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు.



## గుకేశ్‌కు షాకిచ్చిన యువ గ్రాండ్‌మాస్టర్

ఫిడె గ్రాండ్ స్విస్ 2025లో భారత చెస్ స్టార్, ప్రపంచ ఛాంపియన్ గుకేశ్‌ను అమెరికా గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా ఓడించాడు. 16 ఏళ్ల వయసులోనే ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించి చరిత్ర సృష్టించాడు. మిశ్రా 61 ఎత్తుగడలతో ఈ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. కానీ తన ప్రదర్శనతో అతడు సంతృప్తి చెందలేదు! 'నేను గెలిచినప్పటికీ, ఈ టోర్నమెంట్ మునుపటి గేమ్స్‌లా అంత ఆహ్లాదకరంగా అనిపించలేదు. కానీ టోర్నమెంట్ నేను ఊహించిన దానికంటే బాగా జరుగుతోంది. నేను ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే, టోర్నమెంట్‌ను కూడా గెలిచే అవకాశం ఉంది. నిన్న కూడా నేను ప్రాగ్‌పై కొన్ని తప్పులు చేశాను. కానీ నేను ఈ ఆటగాళ్ల కంటే (గుకేశ్, ప్రాగ్) తక్కువ అని నాకు ఎప్పుడూ అనిపించలేదు. నేను వారితో సమంగా ఉన్నా అని భావిస్తున్నా..' అని మిశ్రా తన విజయం అనంతరం అన్నాడు. అలాగే ఆర్.ప్రజ్ఞానందకు జర్మనీకి చెందిన మథియాస్ బ్లూబామ్ వల్ల షాక్ తగిలింది. అతడు 55 ఎత్తుల్లో ప్రజ్ఞానందపై విజయం సాధించాడు.

# మేము కేవలం క్రీడాకారులం

- సంఘటనపై ఎలా స్పందించాలో తెలియలేదు
- ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసింది
- అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు
- బెంగళూరు విషాదంపై దినేష్ కార్తీక్ స్పందన



**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4, 2025న జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. లోపల ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, వెలుపల అభిమానులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్‌సీబీ ఫ్రాంఛైజీ, ఆటగాళ్లు స్పందించకపోవడంపై కూడా చాలామంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చాలా నెలల పాటు మౌనంగా ఉన్న ఆర్‌సీబీ బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్, ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో మొదటిసారి మాట్లాడారు.**

ఆ రోజు జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకుంటూ.. ఆ విషాదం తమ ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఆటగాళ్లు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. "మేము బెంగళూరులో ఉన్నాము. మేము ఒక ఈవెంట్‌కు వెళ్లమని చెప్పారు. కానీ మేము అక్కడికి వెళ్ళినప్పుడు మమ్మల్ని వెనక్కి పంపించారు. అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు. మేము కేవలం క్రీడాకారులం. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎలా స్పందించాలో తెలియదు. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నాను" అని దినేష్ కార్తీక్ చెప్పారు. ఆ విషాదం తర్వాత ఆటగాళ్లంతా మౌనంగా ఉండిపోయారని కార్తీక్ తెలిపారు. "ఆర్‌సీబీకి అంత పెద్ద అభిమానుల బలం ఉంది. కానీ, ఆ సంఘటన మా సంబరాలన్నింటినీ నాశనం చేసింది. నేను చూసిన వాటిలో అది అత్యంత బాధాకరమైన విషయాలలో ఒకటి. ఆ తల్లిదండ్రులు, కుటుంబాలు ఎలాంటి బాధను అనుభవిస్తున్నారో నేను ఊహించలేను. వారికి ఏదో ఒక విధంగా సహాయం చేయగలమని నేను ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ దుర్ఘటన జరిగిన దాదాపు మూడు నెలల తర్వాత ఆగస్టు 28న ఆర్‌సీబీ దీనిపై స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకోవడానికి ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి ఆర్‌సీబీ కేర్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లోనే దినేష్ కార్తీక్ మొదటిసారిగా స్పందించి, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "జూన్ 4న తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ నా హృదయపూర్వక సానుభూతి. మీరు పడిన బాధను నేను ఊహించలేను. ఈ క్లిష్ట సమయంలో మీకు శక్తి ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.



## ఫ్యూచర్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ గరిష్ఠానికి పసిడి ధర

దేశీయ ఫ్యూచర్ మార్కెట్‌లో పసిడి ధర మంగళవారం ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. ఒక్క రోజులోనే 10 గ్రాముల గోల్డ్ ధర రూ.723 మేర పెరిగి రూ.1,10,312 వద్దకు చేరింది. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు పసిడికి డిమాండ్ పెంచుతున్నాయి. డాలర్ ఇండెక్స్ బలహీనపడడం కూడా మరో కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. దేశీయ మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీలో డిసెంబర్ డెలివరీ గోల్డ్ ధర 10 గ్రాములు ఆల్‌టైమ్ గరిష్ఠమైన రూ.1,10,312కు చేరింది. అక్టోబర్ డెలివరీ బంగారం కూడా రూ.982 మేర పెరిగి రూ.1,09,500 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాన్ని తాకింది. ఇక అంతర్జాతీయ ఫ్యూచర్ మార్కెట్‌లోనూ డిసెంబర్ నెల డెలివరీ ఔన్సు బంగారం 3,698.02 డాలర్ల వద్ద రికార్డు స్థాయికి చేరింది. స్పాట్ గోల్డ్ ఔన్సు 3,658.38 డాలర్లు పలుకుతోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా మేలిమి బంగారం 10 గ్రాములు రూ.1,12,500 పైకి చేరింది.

### కారణాలు ఇవీ..

- గత శుక్రవారం విడుదలైన యూఎస్ జాబ్స్ డేటా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గిస్తుందన్న అంచనాలను పెంచింది. వచ్చే వారం జరిగే భేటీలో వడ్డీ రేట్లలో 25 బేసిస్ పాయింట్ల మేర కోత ఉండొచ్చని అనలిస్టులు పేర్కొంటున్నారు. ఏడాది చివరికి మూడు కోతలు ఉండొచ్చని రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్టు జిగర్ త్రివేది పేర్కొన్నారు.
- సెప్టెంబర్‌లో జరిగే మానిటరీ పాలసీ భేటీలో ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో బంగారం ఔన్సు 3,695 డాలర్ల పైన ట్రేడవుతోందని అగ్‌మాంట్ సీనియర్ అనలిస్టు రేనిష చైనానీ పేర్కొన్నారు. డాలర్ నిల్వలపై ఆధారపడడం తగ్గించిన చైనా సెంట్రల్ బ్యాంక్ బంగారంపై తన పెట్టుబడులు కొనసాగిస్తోందని, వరుసగా పదో నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు.
- ఉక్రెయిన్ విషయంలో రష్యా తన దూకుడు కొనసాగిస్తోంది. అమెరికా మాటలు పెడచెవిన పెట్టి దాడులు చేపడుతోంది. దీంతో అమెరికా నుంచి మున్ముందు మరిన్ని ఆంక్షలు ఉండొచ్చన్న అంచనాలు కూడా సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని కమోడిటీ మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. డాలర్ బలహీనపడడమూ మరో కారణమని చెబుతున్నారు. డాలర్ ఇండెక్స్ 97.33 వద్ద ట్రేడవుతోంది.

## లాభాల్లో ముగిసిన సూచీలు




**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ షేర్లు రాణించడం సూచీలకు కలిసొచ్చింది. సెప్టెంబర్ 11న జరిగే బోర్డు సమావేశంలో షేర్ల బైబ్యాక్‌పై నిర్ణయం తీసుకోనుండడంతో ఇన్ఫీ షేర్లు నేడు రాణించాయి. టీసీఎస్, హెచ్‌సీఎల్ షేర్లు కూడా సూచీలకు ఊతమిచ్చాయి. దీనికితోడు అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు తోడవ్వడంతో మన సూచీలు నేడు రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 81,129.69 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,787.30) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా అదే జోరు కొనసాగింది. ఇంట్రాడేలో 81,181.37 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 314 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 95.45 పాయింట్ల లాభంతో 24,868.60 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాజీస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ట్రెంట్, ఎటెర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్టీపీసీ, టైటాన్ షేర్లు నష్టపోయాయి. ఆసియా మార్కెట్‌లలో కోస్పీ, హాంగ్‌సెంగ్ మార్కెట్లు లాభాల్లో ముగియగా.. జపాన్ నిక్కీ నష్టపోయింది. యూరోపియన్ మార్కెట్లు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.55 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,653.04 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

అక్షర రాజముద్ర
www.rajamudranews.com
ప్రతి అక్షరం - ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక




# హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఓజీ సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీరిలీజ్ ఈవెంట్లు నిర్వహించనున్నట్టు సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరుపవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. ఓజీ పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీవల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షప ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు.

## రోషన్ 'చాంపియన్' మూవీలో యంగ్ బ్యూటీ

హీరో శ్రీకాంత్ వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చాడు రోషన్. నిర్మలా కాన్వెంట్, పెళ్లిసందతో హిట్ అందకున్న ఈ యంగ్ హీరో.. చాలా గ్యాప్ తర్వాత ఇప్పుడు 'చాంపియన్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నాడు. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. ఇందులో నుంచి వచ్చిన ఫస్ట్ లుక్, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ దక్కింది. స్పోర్ట్స్ (ఫుడ్‌బాల్) బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతున్న ఈ మూవీని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఈ సినిమా నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు చిత్ర బృందం. ఇందులో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్‌ను హీరోయిన్‌గా ఫిక్స్ చేసినట్లు తెలుపుతూ అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. తాజాగా అనస్వర బర్త్‌డే కావడంతో.. ఆ సందర్భంగా చాంపియన్‌లో ఈ హీరోయిన్ పాత్రను రివీల్ చేస్తూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు.




## సల్మాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్

### కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా బ్యాటిల్ ఆఫ్ గల్వాన్ . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశంచైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## క్రిష్-4కు రెడీ అంటున్న హృత్రిక్

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో క్రిష్ విశేష ఆదరణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపుగా క్రిష్ 3 తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే క్రిష్ 4 రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప÷-టటొచ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. క్రిష్ సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో క్రిష్ 4 వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.



## ఎఐ సాయంతో అశ్లీల కంటెంట్

### హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్

బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్డు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు హైకోర్టు తెలిపింది.



## మమ్మల్ని శత్రువుల్లా ఎందుకు చూస్తున్నారు

### నటుడు మోహన్ లాల్



అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీలోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడం లేదు. నాతోపాటు రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీలోకి వస్తారా, లేదా అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. అమ్మకు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అని తెలిపారు. ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్సుకు నాయకత్వం వహించడానికి యువకులు ఎందుకు ముందుకురావడం లేదనే ప్రశ్నకు మోహన్‌లాల్ సమాధానమిచ్చారు. యువకులు ముందుకురావాలని మనం అనుకుంటే సరిపోదు. వారు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. బహుశా వారికి అంత సహనం లేదేమో అని తెలిపారు. మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ గతేడాది ఓ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలో హేమ కమిటీ పేర్కొంది. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలక మండలి తమ పదవుల నుంచి వైదొలిగింది.

## యాక్సిడెంట్ వార్తలు అబద్ధం: నటి కాజల్

అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.



Printed, Published and Owned by **RAVU RAJITHA**, Printed at **KAKATHIYA PRINTERS**, LN Colony, Uppal IDA, Uppal. **Editor: RAVU NAGI REDDY**. **RAJAMUDRA PUBLICATIONS**, Peerzadiguda, Medchal - Malkajigiri Dist. Telangana - 98, **RNI NO : TELTEL/2024/86684**, Contact No :98484 83466 9182474575, MAIL ID: rajaamudranews@gmail.com